ప్రభాత తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
01-12-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 85 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# అభివృద్ధిని అడ్డుకోవద్దు

...మిగతాది 2 లో

- రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దు
- బీఆర్ఎస్ మోసం చేసింది.. రైతులకు పండుగ తెచ్చాం..
- రుణమాఫీపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

**జయభేరి, మహబూబ్‌నగర్, నవంబర్ 30**

రైతు బిడ్డగా పాలమూరు రైతుల కష్టాలు తనకు తెలుసునని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దని అన్నారు. రుణమాఫీపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. అమిస్తాపూర్‌లో రైతు పండుగ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. రైతుల కోసం ఇంకా కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతేడాది నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని తెలిపారు. దొరల గడీలను కూల్చారని చెప్పారు. పాలమూరులో కృష్ణమ్మ పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం ముంబై, హైదరాబాద్‌కు వలసలు పోయే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

"గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా.... ప్రాజెక్టులు కట్టలేదా.. పరిశ్రమలు నిర్మించలేదా... నా జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. ప్రజలకు ఉపాధి కల్పించాలని భావించాను. మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలను అడ్డుకుంటున్నారు. మాయగాళ్ల మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుకున్నారు. జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా.. వద్దా. అధికారులను కొడితే శ్రీశైలం.. సాగర్ ప్రాజెక్టులు పూర్తయ్యేవా. మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు. కేసీఆర్‌కే గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉంది. మాజీ మంత్రులు కేటీఆర్,

## గౌతమ్ అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ

- లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ




**జయభేరి, కొజికోడ్, నవంబర్ 30:**

ప్రధాని నరేంద్ర మోడీ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. "లోక్ సభలో మేము రాజకీయ సిద్ధాంతాలపై పోరాడుతున్నాము. మేమేమో అనుభూతులు, భావోద్వేగాలు, ప్రేమ...వంటి వాటి గురించి మాట్లాడుతున్నాం. కానీ వారేమో విద్వేషం, క్రోధం, విభజన, హింస గురించి మాట్లాడుతున్నారు. అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగం చెబుతోంది. ఇతర భారతీయులకు ...మిగతాది 2 లో

## మన యువతే.. మన భవిష్యత్తు

- మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్
- కెఎల్ యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్
- 42 బంగారు పతకాలు, 37 రజిత పతకాలు, 166 మంది పి.హెచ్.డి, 604 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 3936 అండర్ గ్రాడ్యుయేషన్




**జయభేరి, గుంటూరు :**

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవం శనివారం నాడు వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ మాట్లాడుతూ తనను కెఎల్ వర్శిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందన్నారు. యువతే మన భవిష్యత్తు అని అన్నారు. ముఖ్యంగా మనదేశంలో ...మిగతాది 2 లో



## ప్రజాసమస్యలపై ఉద్యమబాట

- తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రజాసమస్యలపై ఛార్జ్ షీట్ రూపకల్పన
- ప్రజలను సంఘటితం చేసి ఉద్యమబాట పట్టాలని
- పార్టీ నేతలకు జి.కిషన్ రెడ్డి పిలుపు
- ఆ దిశలో పార్టీ కార్యక్రమాలు రూపకల్పన
- పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కొత్త కమిటీలు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 30:**


తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రజాసమస్యలపై ఛార్జ్ షీట్ రూపకల్పన చేసి ప్రజల ముందు పెట్టాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిఅన్నారు. ...మిగతాది 2 లో

## మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై దాడికి యత్నం



**జయభేరి, న్యూఢిల్లీ నవంబర్ 30:**

మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాదయాత్రలో దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. పాదయాత్రలో చొరబడ్డ ఓ యువకుడు కేజ్రీవాల్ మీద దాడికి యత్నించాడు. వెంటనే ఆప్ నాయకులు, కార్యకర్తలు ప్రతిస్పందించి ఆ యువకుడిని పట్టుకుని చితకబాదారు.దీనికి ముందు కేజ్రీవాల్ ప్రసంగిస్తూ ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీని గ్యాంగ్ స్టర్లు నడిపిస్తున్నారని ఆరోపించారు. దుకాణాలపై జరుగుతున్న దాడుల వల్ల వ్యాపార వర్గాల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు.




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులపై దృష్టి సారించింది. ఏడాదిలోపు మూడు విడతలుగా రైతుల రుణమాఫీ చేసిన ప్రభుత్వం, ఈసారి నాలుగో విడతకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో మూడు లక్షల మందికి రుణమాఫీ చేయనుంది.

## కొంత మంది ఖాతాల్లోకి రుణమాఫీ


**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 30:**

వ్యవసాయ రంగానికి సంబంధించిన శనివారం కీలక ప్రకటన చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ ఏడాది తెలంగాణ రైతులకు స్వర్ణయుగమనే చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత సొంతం చేసుకుంది. ఇందిరమ్మ రాజ్యమంటే మాటలు కాదు చేతులతో చేసి నిరూపించింది. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడతలుగా రైతులకు రుణమాఫీ చేసింది. తొలి విడత 11 లక్షల 34 వేల 412 మందికి లక్ష వరకు రుణమాఫీ చేసింది. రెండో విడతలో మరో ఆరున్నర లక్షల మందికి లక్షన్నర వరకు రుణాలను మాఫీ చేసింది. మూడో విడతలో నాలుగున్నర లక్షల మందికి 2 లక్షల వరకు చేసింది.శనివారం నాలుగో విడతగా మూడు లక్షల మంది ...మిగతాది 2 లో

## ఫెంగల్ తుఫాన్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

- అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

**జయభేరి, అమరావతి, నవంబర్ 30:**



ఫెంగల్ తుఫాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షించాలని ఉన్నతాధికారులకు సూచించారు. డిజాస్టర్ టీమ్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఫెంగల్ తుఫాను తీరాన్ని సమీపిస్తున్న సందర్భంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అధికారులు అప్రమత్తం అయ్యారు. శనివారం మధ్యాహ్నం కల్లా పాండిచ్చేరి తీరానికి తూఫాన్ తాకవచ్చని భావిస్తున్నారు. ఈ సందర్భంగా గంటకు 70 నుంచి 90 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కోస్తా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## మాలల సింహగర్జనకు బిజెపి - బీఆర్ఎస్ మాల నేతలు దూరం.. దూరం..!?

పేజీ 2

▶▶ మొదటిపేజీ తరువాయి

## అభివృద్ధిని అడ్డుకోవద్దు

హరీశ్‌రావుకు పెద్దపెద్ద ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. ప్రజలను రెచ్చగొట్టి కేసుల పాల్జేసి వాళ్లు వెళ్లి ఫామ్‌హౌస్‌లో ఉంటారు. కేసీఆర్ చేసిన దోపిడీకి ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వం బలైపోయింది. మల్లన్నసాగర్‌లో భూమి పోతే రైతు చితిపేర్చు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు మల్లారెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ న్యాయం చేసిందా. భూములు కోల్పోతున్నవారు పరిహారం అడగండి ఇస్తాను. కావాలంటే ఎకరాకు రూ.20 లక్షల పరిహారం అయినా ఇస్తాం.మాయగాళ్ల మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ మోసం చేసింది..**

మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తర్వాత... ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ సీఎం అయ్యారని గుర్తుచేశారు. తనకు వచ్చిన అవకాశాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తున్నానని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లందరూ జూనియర్ అయినా తనకు సహకరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతురుణమాఫీని పూర్తి చేసిందా అని ప్రశ్నించారు.వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదన్నారు. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్లే అని కేసీఆర్ అనలేదా అని నిలదీశారు.

**రైతులకు పండుగ తెచ్చాం..**

తమ ప్రభుత్వం మాత్రం వరి వేస్తే.. రూ.500 బోనస్ ఇచ్చి.. వరి రైతులకు పండుగ తెచ్చిందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరానికి రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. మూడేళ్లు నిండకుండానే కాళేశ్వరం కూలిందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది తెలంగాణలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రుణమాఫీ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సాగుకు ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని తెలిపారు. ఎవరెవరో వచ్చి పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించారని.. ఆయన ఈ జిల్లాకు చేసిందేమీ లేదని అన్నారు. మన ప్రాజెక్టులకు నిధులు ఇచ్చేందుకు కేసీఆర్‌కు మనసు రాలేదని.. ఎంపీగా గెలిపించిన జిల్లాకు కేసీఆర్ ఏం చేశారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## గౌతమ్ అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ

భిన్నంగా అదానీని మాత్రం ప్రత్యేకంగా చూస్తామని ప్రధాని మోడీ అంటున్నారు'' అని రాహుల్ గాంధీ వాయనాడ్ లో జరిగిన బహిరంగ సభలో తెలిపారు. ''అమెరికా అదానీని ఆరోపిని చేసినప్పటికీ, దోషిగా చేసినప్పటికీ అదేమంత విషయం కాదని మోడీ అంటున్నారు. మన దేశంలో మాత్రం అతడిని దోషిని చేయమంటున్నారు'' అని రాహుల్ గాంధీ అన్నారు. లంచం కేసులో అమెరికా ప్రాసిక్యూటర్లు అదానీని దోషిగా తేల్చారు. ఆయనపై కేంద్రం కఠిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.రాహుల్ గాంధీ బిజెపి మీద దాడి చేస్తూ వారి వద్ద డబ్బు, ఇంటెలిజెన్స్ సంస్థలు, సిబిఐ, ఈడి, ఐటి వంటివన్నీ ఉన్నాయి. కానీ మా దగ్గర కేవలం ప్రజల భావోద్వేగాలున్నాయి. మేము బిజెపి సిద్ధాంతాలను ఓడిస్తామన్న విశ్వాసం మాకుంది'' అన్నారు. ''ప్రియాంక గాంధీ మీ పార్లమెంటు ప్రతినిధి. మీరామెను ఎన్నుకున్నారు. ప్రజల్లో ఉన్న అభిమానం ప్రియాంక గాంధీని ఎంపీని చేసిందని నేను భావిస్తున్నాను'' అంటూ రాహుల్ గాంధీ తెలిపారు.

## మన యువతే మన భవిష్యత్తు

ఉన్న యువతకు శారీరక దృఢత్వం అవసరమన్నారు. యోగా , ప్రాణయామం, వ్యాయామం లాంటి కసరత్తులు చేస్తూ యువత ఎప్పుడూ దృడంగా ఉండాలన్నారు. విద్య వలన వినయం వస్తుందన్నారు. వినయం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళుతుందన్నారు. 21వ శతాబ్దంలో కేవలం డిగ్రీ ఉంటే సరిపోదన్నారు. డిగ్రీతో పాటు నైపుణ్యాలు నేటి యువతకు అవరసమని పేర్కొన్నారు. ప్రపంచం నూతన ఆవిష్కరణలతో దూసుకుపోతుందన్నారు. అందుకు భారత యువత కూడా ఏమాత్రం తీసిపోదన్నారు. నిత్యం నేర్చుకునే తత్వమే అత్యంత శక్తివంతమైన ఆయుధమని అన్నారు. చదువుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఎంతో మంది ఉండి ఉంటారని, అయితే తాను కూడా గ్రామీణ ప్రాంతం నుండే వచ్చానని చెప్పారు. ఉన్నత పాఠశాల విద్య కోసం ప్రతీ రోజు 6 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి వచ్చేవాడినని తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యక్షులు శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు మాట్లాడుతూ తాము తమ వర్సిటీలో చదువుతున్న విద్యార్ధులకు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తమ విద్యార్ధులు వెళ్లి పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే అత్యున్నత అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఎ ప్లస్ సర్టిఫికేట్ ఉన్న తమ వర్సిటీ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్ధులు దేశ విదేశాల్లో రు.57 లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు సాదించి చరిత్ర సృష్టించారని తెలిపారు.

వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 4 వేల 7వందల 6 మంది విద్యార్ధులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఇందులో 166 మంది పి. హెచ్. డి, 604 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 3 వేల 9వందల 36 మంది అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 42 మంది విద్యార్థులకు బంగారు, 37 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. తమ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఆయా విభాగాలలో సుమారు 170కి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అందుకుగాను యుజిసి నుండి కెఎల్ యు కు వంద కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు. తమ వర్సిటీ లో 1200 మంది అత్యంత నిపుణులైన అద్యాపకులు ఉండగా వారిలో 600 మంది వివిద విభాగాలలో డాక్టరేట్ లు సాదించినవారే కావడం విశేషమన్నారు పలువురు విద్యార్దులు అంతర్జాతీయ స్థాయిలో వివిద క్రీడలలో బంగారు, రజిత పతకాలు సాదించి దేశం గర్వపడేలా చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి కోనేరు సత్యన్నారాయణ గారు అధ్యక్షత వహించారు. సంధాత కర్త, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావులు వ్యవహరించారు. కార్యక్రమంలో కెఎల్ ఇఎఫ్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్ లు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కొంత మంది ఖాతాల్లోకి రుణమాఫీ

రైతులకు 3 వేల కోట్ల రూపాయలను విడుదల చేయనుంది ప్రభుత్వం. వీరిలో చాలామందికి రేషన్ కార్డు లేకపోవడం, బ్యాంకు ఖాతాల సమస్య, ఆధార్ కార్డుల్లో సమస్యలు, ఇతర సాంకేతిక సమస్యలతో మరో మూడు లక్షల మందికి రుణమాఫీ జరగలేదని గురించారు అధికారులు.ఈ విషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్ రైతు పండగ సభ ముగింపు సందర్భంగా ఆయా రుణాలను ప్రభుత్వం విడుదల చేయనుంది. దీంతో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు రైతులందరికీ రుణమాఫీ చేయడం ఇదో రికార్డుగా చెబుతున్నారు అధికారులు.ఒక్క ఏడాదిలో రైతులకు దాదాపు 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది రేవంత్ సర్కార్. అందులో రైతు పెట్టుబడి సహాయం కింద 7,625 కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కింద 10,444 కోట్లు ఉన్నాయి.ఇక ధాన్యం కొనుగోలు కోసం 10, 547 కోట్ల రూపాయలు, వరదల వల్ల పంట నష్టం కింద ఎకరాకి 10 వేలు చొప్పున ఆర్థిక సాయం చేసింది. తెలంగాణలో 42 లక్షల మంది రైతులకు భీమా కవరేజ్ నిమిత్తం 1433 కోట్ల రూపాయలను ప్రీమియం కింద చెల్లింపు చేసింది.ఇవికాకుండా పచ్చి రొట్టె ఎరువు తయారీ, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు చెల్లింపులు, మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం సేకరణ, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు, హార్టికల్చర్, ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ, వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది ప్రజా ప్రభుత్వం.

- బిఆర్ఎస్ బాస్ మాల నేతలకు వార్నింగ్ ఇచ్చారా..!?
- బిజెపి నేతలు మాల నేతలకు ఆదేశాలు జారీ చేశారా!?
- జాతి కోసం పోరాడకుండా మూలకు దాచుకున్న మాల నేతలను ఏమనాలి!?
- మనువాదుల కాళ్ళ కింద బానిసలా!? జాతి ద్రోహులా!?
- మౌనం వహించడం వెనక అసలు రాజకీయం ఏమిటి!?
- పదవి రాదన!? పదవి పోతుందనా!?
- కులం కోసం అపనిందలపాలు పడుతుంటే, రాజకీయ నాయకుల పదవుల కోసం పాకులాడే నేతలను ఏం చేయాలి!?
- కాళోజీ అన్నట్టుగా ముందు మన ఇంటిని చక్కదిద్దుకోకపోతే రచ్చ ఎలా గెలుస్తాం!?
- మాలల సింహగర్జనకు ఆయా పార్టీల నేతలు దూరం ఉండటపై జయభేరి వీకెండ్ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...









# మాలల సింహగర్జనకు
## బిజెపి - బీఆర్ఎస్ మాల నేతలు
# దూరం.. దూరం..!?



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ ఎనలిసిస్టు, కవి, రచయిత, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు

✍ జయభేరి, హైదరాబాద్ :

గత కొన్ని రోజులుగా మాలలు ఆవేశంతో ఊగిపోతూ మాదిగలు ఎంత తిడుతున్న ఒక్క మాట కూడా మాట్లాడకుండా మాలల సింహగర్జన వేదిక పైనే మా సత్తాను చూపిస్తామని అంటూ ఓపిక పట్టి నేటితో ఆ కోరిక నెరవేర పోతోంది. కాలం సహకరిస్తే దాందేముంది దాదాపు పదుల లక్షల సంఖ్యలో మాలలు తెలంగాణ పది జిల్లాల నుంచి తండోపతండాలుగా కదిలి వస్తున్నారని సందేశం కూడా మాల నేతలకు అందింది. అంత బాగానే ఉన్నా అసలు ఇంటి దొంగలను ఏం చేయాలి అన్నదే ఇప్పుడు వెయ్యి డాలర్ల ప్రశ్న..!?

**ఒకవైపు 30 ఏళ్ల రాజకీయాన్ని మాదిగల కోసం త్యాగం చేసిన అని చెప్పకొస్తున్న మందకృష్ణ మాదిగ రెండు మూడు సంవత్సరాలు మౌనంగా ఉంటూ తన పనేదో తాను చేసుకుపోయి బాగానే వెనుకేసుకొచ్చాడు అని చెబుతూ మాల జాతికి చెందిన కొందరు నాయకులు సోషల్ మీడియాలో బాగానే సమాధానాలు ఇస్తున్న సవాళ్లు కూడా విసురుతున్నారు..!? దానికి మౌనం వహిస్తున్న మాదిగ నేతలు మాలల సింహగర్జనతో దిమ్మ తిరిగిపోయేలా అవుతుందేమో అన్న భయం కూడా మాదిగల్లో నెట్టుకొస్తుంది...**

**ఎందుకంటే మాల సింహ గర్జన వాయిదా వేసుకుంటున్నారు అని ఆయా సోషల్ మీడియాలో తప్పడు ప్రచారం చేస్తున్న తీరును చూస్తే ఇది వారి అపజయానికి ప్రతీకగా నిలుస్తుంది. మాల సింహ గర్జనలో అనేక మాల సంఘాలు ఒక్కటే గర్జించే సమయం నేడే కావడం భాగ్యనగరం తో పాటు తెలంగాణ 10 జిల్లాలు అంబేద్కర్ నినాదంతో నీలిరంగుమయమై అంబేద్కర్ మాలవాడు మా జాతికి చెందిన వాడు అన్నట్టుగా మాలలు సంబరాన్ని ఆకాశం తాకేలా జరుపుకుంటున్నారు. ఎందుకంటే అంబేద్కర్ మావాడు కాదు అని అనుకుంటున్నా మాదిగలకు ఓటమి దరిచేరునట్టుగా కనిపిస్తోంది..**

**అంబేద్కర్ తన కుటుంబాన్ని త్యాగం చేసి తన జాతి కోసం అణగారిన వర్గ ప్రజల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలందరికీ కోసం ఆయన తన జీవితం మొత్తం ధారపోసిన దార్శనికుడు అలాంటి విద్యావేత్త ప్రపంచ మేధావిని మావాడు కాదు అని చెప్పకోవడం వాళ్ళ దురదృష్టం వారి దౌర్భాగ్యం..!? ఎందుకంటే దరిద్రుని ఎవరు బాగు చేయలేరు కదా! మహర్ జాతికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాలవాడే అంటూ మాలలు తమ ఇష్ట దైవంగా మలుచుకుని మాల జాతి చరిత్రను బయటికితీస్తూ రేపు జరగబోయే మాల సింహ గర్జనలో కళాకారులు వారి పాటలతో తమ చరిత్రను ఇతిహాసాలను బయటికి చెప్పే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది..**

ఇన్ని రోజులు మాదిగ సోదరులతో కలిసి మేము వాళ్ళ పాటలు పాడడం వీళ్ళ పాటలు పాడడం అనేక కుల సంఘాలకు పాటలు రాసి పాడడం అని ఆత్మ విమర్శన చేసుకుంటున్న తెలంగాణ ఆంధ్ర మాల కళాకారులు తమ జాతి కోసం తమ జాతి నవ నిర్మాణం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తూ సాహిత్య పద సంపదను పెంపొందించుకోవడానికి అవిశ్రాంతిగా పోరాడుతూ వస్తున్నారు.. రేపు జరగబోయే మాలల సింహ గర్జనలో అనేక పాటల ద్వారా మాదిగ సమాజానికి ఓ వార్నింగ్ కచ్చితంగా వెళ్లబోయే అవకాశం కనిపిస్తోంది..

ఇప్పటికే మాదిగలు ఒక రకమైన ఆలోచనకు వచ్చినట్టుగా సమాచారం.. నిజానికి బాబు జగ్జీవన్ రామ్ను తమ నేతగా ఇప్పుడిప్పుడే తమ భుజాల మీద పెట్టుకుంటున్న మాదిగలు గత చరిత్ర తెలియకుండా మాట్లాడుతున్నారు.. ఎందుకంటే అంబేద్కర్ బతికున్న రోజుల్లోనే బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ జీవితాన్ని అంబేద్కర్కు వ్యతిరేకంగా తెచ్చిన చరిత్ర మాదిగలకుంది. ఎవరు నమ్మిన నమ్మకపోయినా అంబేద్కర్కు పోటీదారునిగా బాబు జగ్జీవన్ రామ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు నియమించుకుంది. కాంగ్రెస్ కూటమి అంటే అది మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్ల భాయ్ పటేల్ తోపాటు మరికొంతమంది మైనారిటీ కులం నుంచి వచ్చినవాళ్లు కాంగ్రెస్ కూటమిలో ఆనాడు ఉన్నారు... ఇలాంటి తరుణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు ఈ ఒక్కరోజు కూడా బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ కు సమయాన్ని కాదు కదా అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం ఆయన మాలలపై ఎంత స్వార్థ బుద్ధిని చూపించాడు చరిత్రను మనం చదివితే తెలుస్తోంది...



ఇక మాదిగలు జాంబవంతుని కూడా తమ ఇష్ట రాజుగా మహారాజులుగా చెప్పుకొస్తున్న ఒకవైపు మాదిగల్లో మేధావి వర్గం మందకృష్ణ మాదిగ తీరును వ్యతిరేకిస్తూ ఇటు మాలకు సపోర్టు చేయకుండా స్తబ్దంగా మౌనం వహించడం అనేక సందేహాలను కలిగిస్తోంది.. నిజానికి మాదిగల్లో సంపన్న మాదిగలు లేరా!? మాలల్లోనే సంపన్న మాలలు ఉన్నారా!? మాదిగ కళాకారులు పాడే పాటలలో ఒక్క పదం కూడా నిజం లేకుండా అబద్దాలను నిజం అనిపించేలా పాటలు రాస్తూ పాడుతుండడం వారి మాదిగ నేత నేర్పించిన సంస్కృతి సాంప్రదాయాలు అని కళ్లకు కట్టినట్టుగా తెలుస్తోంది... మర్రిచెట్టు విత్తనం వేస్తే మల్లె చెట్టు ఎలా మొలుస్తుంది అన్నట్టుగా మాదిగ జాతిని ముందుకు నడిపించిన మందకృష్ణ మాదిగ వారి కళాకారులకు కూడా పచ్చి అబద్ధాన్ని నూరిపోస్తూ ఆ విధంగా పాడమని ప్రేరేపించడం అందుకు నిదర్శనం గా కనిపిస్తోంది...ఇక 30 సంవత్సరాలు మేము మౌనంగా ఉన్నాం అంటూ చెప్పుకొస్తున్న మాలలు కేవలం పట్టుమని 15 రోజుల్లోనే ఉద్యమాన్ని ఇంత ఉధృతంగా తీసుకొని వచ్చి కవులు కళాకారులను పోగుచేసి మాల సింహ గర్జనలో తరమా ప్రదర్శనకు సర్వం సిద్ధం చేసుకుంది... ఇందులో టిఆర్ఎస్ బిజెపి పార్టీలో నేతలు ఎవరైతే ఉన్నారో వారు మాట్లాడకుండా మౌనం వహిస్తూ కనీసం పట్టించుకోకుండా ఉండడం మాల జాతిలోని కొందరు పెద్దలకు నచ్చినట్టుగా లేదు...

**టిఆర్ఎస్ బిజెపి పార్టీలో ఉన్న మాల నేతలను రాబోయే మాల సింహ గర్జనలో తీసుకోవాలా లేదంటే బొంద పెట్టాలా అన్న ఆలోచనలతో మాల పెద్దలు ఆలోచిస్తున్నట్టు సమాచారం... నిజానికి మాల సింహగర్జనలో 10 జిల్లాల నుంచి గ్రామ గ్రామాన ఊరు ఊరున తండోపతండాలుగా కదిలి వచ్చే సింహం గర్జనకు ప్రజల్లో చైతన్య వచ్చింది కానీ రాజకీయ నాయకుల చేతిలో మోచేతి నీళ్లు తాగుతూ వారి పాదాలను తాకుతూ అడుగులకు మడుగులొత్తే మాల నేతలను ఏమనాలి!? సిగ్గు శరం మానం మర్యాద అన్ని మరిచి కులం కోసం మాల కుల ఆత్మ గౌరవం కోసం ప్రజలు కవులు కళాకారులు అందరూ కదిలొచ్చి సినిమా గర్జన సభను విజయవంతం చేద్దాం అంటే బిజెపి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మాల పెద్దలు నేతలు ఎందుకు కదలడం లేదు ఫస్ట్ వీరిని బొంద పెట్టాలి అన్న వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి...**

**ఇంకోరకంగా ఉద్యమం ఇప్పడే మొదలైంది కానీ రాను రాను ఉధృతం అవుతుంటే అప్పుడు కలిసి వస్తారేమో అప్పుడు చూద్దాంలే అన్న ఆశవాద ఆలోచనలు కూడా ఇంకోవైపు లేకపోలేదు... ఏది ఏమైనా ఇంటి దొంగను మొదలు బొంద పెడితే గాని ఇల్లు బాగుపడదు అన్న మాటలు గుర్తుకు వస్తున్నాయి... మొత్తానికి మాల సింహ గర్జన ఏర్పాటుకు సర్వం సిద్ధమై పేరేడ్ గ్రౌండ్ ముస్తాబయింది...**

**ఇక ఈ కార్యక్రమంలో మాల కళాకారులు మాల జాతికి చెందిన చరిత్రను బయటికి తీసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.. మాల జాతి గొప్పతనాన్ని మాల కులం చేస్తున్న వృత్తిని అనేక పాటల ద్వారా ప్రసంగాల ద్వారా ప్రపంచానికి వినిపించే అవకాశం కలిగిందని కళాకారులు తమ అభిప్రాయాలను జయభేరి న్యూస్ తో పంచుకున్నారు...**

**మొత్తానికి మాల సింహగర్జన సభ విజయవంతం అయితే కనుక మాల కులానికి చెందిన బిజెపి బీఆర్ఎస్ పార్టీల మాల నేతలను ఇల్లు ముట్టడి చాలా వారిని బొంద పెట్టాలా అనే ఆలోచనలో మాల కుల పెద్దలు ఉన్నట్టు సమాచారం... ఇక అమాల సింహ గర్జన మహాసభలో నేతలు మాట్లాడిన మాటలు పాడే పాటలు ఇప్పటికే సర్వం సిద్ధమైపోయి ఈరోజు మాల సింహ గర్జన విజయవంతం చేయాలని మాల జాతికి చెందిన లక్షలాది ప్రజలు ఉవ్వెత్తున తరలివచ్చే అవకాశం కనిపిస్తోంది.. మాదిగ పోరాట సమితి ఏర్పాటు చేసి స్వార్థ లాభం కోసమే పార్టీని నడిపించుకుని జాతిని మభ్యపెట్టి అనేక ఆస్తులు సంపాదించుకున్నారు అన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న మందకృష్ణ మాదిగను వ్యతిరేకించే మాదిగ మేధావసంపన్న వర్గం కూడా మందకృష్ణకు సపోర్ట్ చేయకుండా మౌనంగా ఉంటూ ఒకరకంగా మాల సంఘాలకు తమ సంఘీభావాన్ని తెలుపుతూ ఉండడం కోసమేరుపు....**

నరసింహ గర్జన విజయవంతం అయితే కనుక మాదిగ నేతలకు మళ్లీ కౌంటర్ వేస్తే వాదోపవాదాలతో పాటు చరిత్రలో అంబేద్కర్ను మాదిగలు పెట్టుకోవాలంటేనే అసహ్యించుకునే రోజు వస్తుందేమోనన్న ఆలోచనలతో కొంతమంది మాదిగల మేధావి వర్గం మందకృష్ణ మాదిగ తీరును తప్పుపడుతున్నాయి.. అసలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక జాతికి ఒక కులానికో కాదు ఆయన అందరివాడుగా పేరు సంపాదించుకున్న కేవలం మాల మాదిగల మధ్య వస్తున్న వర్గీకరణ చిచ్చుకు జాతీయ నేతలు చరిత్రలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న నాయకులు సైతం మైలబడి పోతున్నారు... ఇదే వరుస కనిపిస్తే రాబోయే రోజుల్లో మాలలకు అంబేద్కర్ మాదిగలకు బాబు జగ్జీవన్ రావు బొమ్మలు ఇక వేరువేరుగా ఉంటూ కనిపించక మానదు...

## ప్రజాసమస్యలపై ఉద్యమబాట

శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో బిజెపి సంఘటన్ పర్వ్ వర్క్ షాప్ లో పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ ప్రజలు ఎంతో ఆరాటపడి, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదేండ్లు గత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబమయం అయ్యింది.కుటుంబ పాలనపోవాలని, కేసీఆర్ అవినీతి పోవాలని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...వాళ్లు కూడా బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లోనే నడుస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చూసిన అహంకారం, నియంతృత్వం, అవినీతి, వైఫల్యాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నాం.గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఒక్కసీటు కూడా గెలిపించలేదు. అనేక నియోజకవర్గాల్లో డిపాజిట్లు కూడా రాలేదు.ప్రధాని నరేంద్రమోదీ గారి నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు..

తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం అండగా నిలబడుతోంది. జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధి కోసం కేంద్రం అనేక సహకారాలు అందిస్తోంది.గ్రామపంచాయతీలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా గ్రామ పంచాయతీలకు నిధులివ్వడం లేదు.15th ఫైనాన్స్ నిధులతోనే గ్రామపంచాయతీలకు నిధులు అందుతున్నాయి. చిన్న చిన్న అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు.రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసి ఉద్యమబాట పట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.. ఆ దిశలో పార్టీ కార్యక్రమాలు రూపకల్పన చేయాలన్నారు.. పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కొత్త కమీటీలు రాబోతున్నాయి.

భారతీయ జనతా పార్టీ.... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లాగా కుటుంబం అధారంగా నడిచే పార్టీ కాదు. ప్రజాస్వామ్యబద్ధంగా పని చేసే పార్టీ. బూత్ స్థాయి నుండి మంచి నాయకత్వం రావాలి.. మంచి కమిటీలు ఏర్పాటు కావాలి.

ఇటీవల రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించారు.కేంద్రప్రభుత్వం తరపున తెలంగాణ అభివృద్ధి కోసం, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అన్ని రకాలుగా అండగా నిలబడుతామని మోదీ స్పష్టంగా చెప్పారని,.రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రధాని మోదీ గారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంది.ఉద్యోగాలు ఇస్తమని రాష్ట్ర నిరుద్యోగులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదు... గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ లను ప్రాసెస్ చేసి తామే ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు.

డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేసిన తర్వాత డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తమని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినా అరకోరగా తప్పితే రుణమాఫీ పూర్తిచేయలేదు.వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పిరు..కానీ ఉన్న 2,000పెన్షన్ ని కూడా సకాలంలో ఇవ్వడం లేదు. ఏడాది గడిచినా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు. రేషన్ కార్డులు లేక రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై, అన్ని అంశాల మీద డిసెంబర్ 1న భారతీయ జనతా పార్టీ తరపున తెలంగాణ ప్రజల ముందు ఛార్జ్ షీట్ పెట్టబోతున్నామని తెలిపారు..జిల్లా, అసెంబ్లీ స్థాయిలో గ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు పెట్టాలి.రానున్న రోజుల్లో ఉద్యమాల పకల్పన చేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేసారు.

# ఐఫోకస్ మిషన్ సుప్రభాతం కార్యక్రమం

✍ జయభేరి, ఉప్పల్ :




మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక గురువు శ్రీ సద్గురు శివానంద మూర్తి మార్గనిర్దేశంలో వసుదేవ శర్మ నాయకత్వంలో నవంబర్ 21, 2005 నాడు ప్రారంభమైన ఐ ఫోకస్ మిషన్ దిగ్విజయంగా ముందుకు సాగటం సంతోషకరం. అభినందనలు. విద్యార్థుల్లో ఏకాగ్రత, మహిళల్లో ఆత్మవిశ్వాసం, ఉద్యోగుల్లో సమర్థత, యువతలో చైతన్యం, వ్యాపారుల్లో నైపుణ్యం, మొత్తం మీద సమాజ సాధికారతకు మీరు చేస్తున్న కృషి ఎంతో గొప్పది. ఇక్కడ చెబుతున్న ఏడు అంశాలు.. ఫిట్ నెస్, లర్నింగ్, కెరియర్, ఫ్యామిలీ, స్పిర్చువాలిటీ, పవర్ సర్కిల్ అండ్ పర్సనల్ వెల్ బీయింగ్ అనేవి ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యం. పవర్ ఫుల్ లైఫ్ లీడ్ చేయడానికి, పవర్ ఫుల్ సొసైటీ రూపుదిద్దుకోవడానికి దోహదం చేస్తాయి. ఏవైనా సమస్యలు వస్తే అందరూ రాజకీయనాయకుల వైపు చూస్తున్నారు. రాజకీయ నాయకులకు బాధ్యత ఉన్నట్లే ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుంది. మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల గురించే అందరూ మాట్లాడుతారు కానీ, ప్రాథమిక విధుల గురించి ఎవ్వరూ మాట్లాడరు. ఎందుకంటే అవి తాను పాటించాల్సి వస్తుంది కాబట్టి. కండ్ల ముందు కనిపించే సమస్యలే.., ఒక్క ప్రయత్నం చేస్తే పరిష్కారం లభించేవే.. కానీ చాలా మంది మనకు ఎందుకులే అని వెళ్లిపోతారు. తోటి మనుషులకు కూడా మనలాంటి కష్టాలే ఉంటాయన్న కనీస ఆలోచన పక్కన బెట్టి కఠినంగా వ్యవహరిస్తారు. పర్సనల్ లైఫ్ పట్ల శ్రద్ధ ఎంత ముఖ్యమూ, సొసైటీతో అనుబంధం కూడా అంతే ముఖ్యం. నువ్వు అనుకున్న నీ జీవితంలో నీతో పాటు నీ కుటుంబం, ఈ సమాజం కూడా ఉంటుంది. ఆ మూడింటిన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తేనే జీవితానికి అర్థం ఉంటుంది. కాబట్టి మీ గురించి ఆలోచించండి, మీ కుటుంబం గురించి ఆలోచించండి. అలాగే ఈ సమాజం గురించి కూడా కొంత ఆలోచించండి. పేదలు, అన్నార్తులు, అనాథలు ఎంతో మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఎంతో మంది సరైన గైడెన్స్ కోసం చూస్తున్నారు. మీరు అందించే మాట సాయం వారి జీవితాల్లో వెలుగు నింపుతుంది. ఐ ఫోకస్ ద్వారా మీరు చేస్తున్నది సమాజ సేవ. దేశ సేవ. ఉరుకుల పరుగుల జీవితంలో సొసైటీకి కనెక్ట్ చేస్తున్న అద్భుతమైన ప్రపంచం. ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలని, మరెందరికో చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :

మూడు రోజులు నిర్వహించిన ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలో జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో భాగంగా ప్రథమముగా సిద్దిపేట జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీకి ఎంపిక అయినవి..రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనకై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అహ్మదీపూర్ నుండి రెండు ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయి... ప్రథమ 1.ఎస్ వికాస్, మ్యాట్రిస్ క్లినర్ కి గాను రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యారు. ఇందులో రెండు ప్రాజెక్ట్ లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆహ్మదీపూర్ నుండి ఎంపిక అయినందుకు విద్యార్థులను, గైడ్ టీచర్ హాఫీజ్ ను ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి సన్మానం



✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :

ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు తనుకు ఆంజనేయులుకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ వారితో పాటు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్, సీనియర్ నాయకులు బుద్ధ సత్యం తదితరులు ఉన్నారు..

# 2 తేదిన కోకాకోలా కంపెనీ ప్రారంభించనున్న సీఎం




✍ జయభేరి, ములుగు, నవంబర్ 30 :

డిసెంబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండతిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫ్యాక్టరిని ప్రారంభించే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం ములుగు మండలం బండతిమ్మాపూర్ గ్రామంలో గల కోకాకోలా ఫ్యాక్టరీని సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంభందించిన ఏర్పాట్ల గురించి ఫ్యాక్టరీ అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను చేయాల్సిందిగా సంభంధిత అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట గజ్వెల్ ఆర్డీఓ చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డీపీఓ దేవకీదేవి, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, డీపీఆర్ఓ రవికుమార్, టిజిఐఐసి జోనల్ అధికారి అనురాధ, డిప్యుటీ జోనల్ అధికారి జ్యోతి, ములుగు తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ అసోసియేషన్ సమీక్ష సమావేశం

■ జిల్లాలో త్వరలో కబడ్డీ ఇందోర్ స్టేడియం - ఎన్సీ సంతోష్



✍ జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :

తెలంగాణ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనితీరు బాగుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గౌరారం లో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసాని వీరేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నుండి అతి చిన్న వయసులోనే జిల్లా నుండీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివకుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ అభినందించారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ అద్భుతమని ఎన్సి సంతోష్ ను అభినందించారు.సిద్దిపేట జిల్లా హైదరాబాద్ తర్వాత ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయడానికి అనుకూలమైన ప్రాంతమని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా క్రీడాకారులకు శాశ్వతంగా కబడ్డీ క్రీడా మైదానంతో పాటు ఇండోర్ స్టేడియం కూడా నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణ, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు,ప్రేమ్ నారాయణ, జాయింట్ సెక్రటరీ మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# నూతనగంటి తేజస్వినికి ఘన సన్మానం

■ ఉన్నత ఆశయం ఏర్పరచుకొని ప్రణాళికతో చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు తేజస్విని

✍ జయభేరి, కొండమల్లేపల్లి :

కొండ మల్లెపల్లి పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్ మంగా దంపతుల కుమారుడు సాయి కిరణ్ బీటెక్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు .కూతురు నూతనగంటి తేజస్విని రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ లో వెలువడిన ఏపీ జూనియర్ సివిల్ జడ్జ్ గా సెలెక్ట్ అయింది.ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ పిల్లల ఇష్టప్రకారమే వారిని చదువుకొనివ్వాలని అన్నారు .మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తేజస్విని ఇటు తల్లిదండ్రులకు, బీసీ సమాజానికి గొప్ప పేరు తెచ్చిందని అభినందించినారు మునుముందు ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ లక్ష్యం ఏర్పరచుకొని తల్లిదండ్రులు, గురువుల సూచన మేరకు లక్ష్యంతో చదివితే ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పెద్దిశెట్టి సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము, నూతన గంటి రఘు, చనగోని శివ గౌడ్, బొడ్డుపల్లి శంకర్, వింజమూరి చంద్ర మౌళి, బొడిగె రమేష్ గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, అబ్దుల్ కలాం, తోటపల్లి చంద్రకళ, శ్రీను, కోట్ల జగదీష్, గోపాలాచారి, జట్టమోని యాదయ్య, బొడిగ శంకర్, బూడిద వెంకటయ్య, ఏరుకొండ సైదులు, కిరణ్, ధనమ్మ, శ్రీనివాస చారి, భూతరాజు దాసు, భరత్ ,అనిల్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కేటిఎస్ విద్యార్థుల కార్తీక వన భోజనాలు



✍ జయభేరి, దేవరకొండ :

ఆనందం, ఆహ్లాదకరంగా సాగే వనభోజనాలు మన సంప్రదాయాలను చాటి చెబుతాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులు, చిన్నారులు కార్తీక వనభోజన (పిక్నిక్) కార్యక్రమాన్ని తెలుగు పల్లి ఫామ్ హౌస్ వేదికగా ఘనంగా జరిపారు. వనభోజనా కార్యక్రమంలో విద్యార్థులందరూ ఆట పాటలతో సందడి చేసి,అంతా కలిసి వనభోజనాలతో సరదాగా గడిపారు.బాల్యంలో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో ఉల్లాసం, ఉత్సాహం కూడా ముఖ్యమని పేర్కొన్నారు.

# అవినీతి రహిత దేశమే లక్ష్యంగా.. ప్రతి ఒక్క పౌరుడు పని చేయాలి

✍ జయభేరి, ఘట్కేసర్ :




ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో లింగపురంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమంలో ముఖ్య అతథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి BLOCK అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.

ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. అవినీతి రహిత దేశమే లక్ష్యంగా ప్రతి ఒక్క పౌరుడు పని చేయాలని.. ప్రతి ఒక్కరి మీద బాధ్యత ఉంటుందని, కావున ఇట్టి విజిలెన్స్ ద్వారా అవినీతి రహిత భారత్ నీ తయారు చేసుకోవాలని ప్రతి ఒక్కరికీ సూచిస్తూ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ (VAW) తన అచంచలమైన సమగ్రతకు 'భారతదేశపు ఉక్కు మనిషి'గా పిలువబడే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పుట్టిన వారంలో జరుపుకుంటారు.

కొత్త భారతదేశం కోసం భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, దేశం యొక్క అగ్రగామి సమగ్రత అధికారంగా, ప్రజా పరిపాలనలో సమగ్రత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టింది. కమిషన్ యొక్క బహుముఖ విధానంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పాటించడం చాలా కీలకమైన అంశం. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో భాగస్వాములందరూ సమిష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు ఉనికి, కారణాలు, గురుత్వాకర్షణ, అవినీతి ముప్పు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ప్రాథమిక వ్యూహాలలో ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అనిత, నర్సింహా, నాయకులు గోవర్ధన్, మల్లా రెడ్డి, లింగపురం ప్రజలు, పవర్ గ్రిడ్ అధికారులు తదితరులు.

# చిన్నపిల్లల గుండే ఆపరేషన్లు @ కొండపాక

■ ఆరు రోజుల్లో 18 గుండె ఆపరేషన్లు

■ సత్యసాయి ఆసుపత్రిని సందర్శించిన సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు..

కొండపాక, నవంబర్ 30 :



సత్యసాయి ఆస్పత్రి సేవలను దేశంలోని 10 వేల గ్రామాల్లోని చిన్నారులకే కాకుండా,18 ఇతర దేశాల్లోని పిల్లలకు కూడా అందుబాటులో ఉన్నాయని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు.సిద్దిపేట జిల్లా,కొండపాకలోని సత్యసాయి సంజీవని ఆస్పత్రి సందర్శన అనంతరం మాట్లాడారు.

ఆరు రోజుల్లో 18 మంది చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసిన సత్య సాయి ఆస్పత్రి సేవలు ప్రసంశనీయం.గత 12 ఏళ్లలో 33,600 మందికి పైగా చిన్నారులకు సర్జరీలు నిర్వహించారు. పేద కుటుంబాల ఆవేదనలకు ఈ ఆస్పత్రి ముగింపు పలుకుతున్నది.అత్యాధునిక పరికరాలు, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నది. ప్రభుత్వాలు చేయలేని పనిని సత్యసాయి ట్రస్ట్ ఘనంగా చేసి చూపుతోంది.

మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు మన తెలంగాణలోనూ ఇలాంటి ఆస్పత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం. మూడు లక్షల నుంచి పది లక్షల వరకు ఖర్చయ్యే గుండె ఆపరేషన్లను పేద కుటుంబాలకు ఉచితంగా అందించడం గొప్ప సేవ. ఇక్కడి వైద్యులు, సిబ్బంది సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్, మధుసూదన సాయి లను హృదయపూర్వకంగా అభినందించారు. వారిద్దరి నాయకత్వం వల్లే ఇలాంటి గొప్ప సేవా సంస్థలు సమాజానికి లభిస్తున్నాయి అన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పిల్లలు గుండె సమస్యలతో జన్మిస్తుంటే, వారిలో కేవలం 10వేల మందికి మాత్రమే అవసరమైన చికిత్స లభిస్తోంది అన్నారు.ఈ పరిస్థితుల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలు మరింత విస్తరించి, చిన్నపిల్లల ప్రాణాలు కాపాడాలని మనసారా కోరుకుంటున్నాని తెలిపారు.

ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ ఆస్పత్రి గుండె ఆపరేషన్లకే పరిమితం కాకుండా, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో ప్రజలకు సేవ చేస్తోంది. కేవలం ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు సర్జరీలు పూర్తిచేసి, వారికి పునర్జన్మ ప్రసాదించడం గొప్ప విషయం. ఇక్కడి వైద్యులు మనసుతో పని చేస్తూ మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోట్ల రూపాయలు సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ, తమ సేవలను పేద పిల్లల జీవితాలను కాపాడటానికి అంకితమిచ్చిన వైద్యులు నిజమైన దేవదూతలు.ఇది కేవలం వైద్యసేవ మాత్రమే కాదు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కూడా. ఇలాంటి గొప్ప సేవలను అందించినందుకు సత్య సాయి ట్రస్‌ట్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.సత్య సాయి ట్రస్ట్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొంటూ, ఈ సేవలను విస్తరించి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబానికి చేరాలి.

# అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించడమే కార్తీకదీపం

- దీప కాంతిలో.. అమ్మవారు సమస్త దోషాలు తొలగిస్తుంది
- కార్తీకదీపం.. జ్ఞానప్రదమైన శక్తిని ప్రసాదిస్తుంది
- క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి

**జయభేరి, వర్గల్, నవంబర్ 30 :**



మహాలక్ష్మి స్వరూపమైన కార్తీక దీపాల వరస జ్ఞానప్రదమైన శక్తిని ప్రసాదిస్తుందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ హరినాథ శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వర్గల్ క్షేత్రంలో కార్తీకదీప మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. కార్తీకదీపం వెలిగిస్తే అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానం ప్రసాదిస్తుందని, అమ్మవారి కటాక్షాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమస్త దోషాలు తొలగించడంతో పాటు దీప కాంతిలో ఆ జగన్మాత శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు కటాక్షిస్తుందని అన్నారు. దీప వెలుగులు ఉన్నచోట అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, కీర్తి ప్రతిష్టలు, ఆనందోత్సాహాలు వెల్లువిరుస్తాయని చెప్పారు. కార్తీక మాస పర్వదిన సందర్భంగా వెలిగించే వెలుగులు సమాజంలో చెడు, దుఃఖం, నిరుత్సాహం తొలగిస్తుందని, అందుకే కార్తీక దీపం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప పండుగగా ప్రసిద్ధికెక్కినట్లు పేర్కొన్నారు. దీప కాంతుల్లో జగన్మాత అమ్మవారు దేదీప్యమానంగా విరాజిల్లుతుందని, అందుకే దీపాన్ని ఆరాధించి, పూజించి, సేవిస్తే సంపూర్ణ అనుగ్రహం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని చెప్పారు. శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో లోక కళ్యాణార్థమై నిర్వహిస్తున్న ఈ దీపోత్సవం అందరికీ సకల శుభాలు ఇస్తుందని, అంతేగాకుండా సకల దేవతా స్వరూపిణి గోమాతను సంరక్షించి పూజిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా బలపడుతుందని అన్నారు. కార్తీకదీప మహోత్సవంలో పాల్గొన్న భక్తులు ధన్యులని, వారి కుటుంబాలకు అమ్మవారి కృపా కటాక్షాలు ప్రసాదిస్తుందని, ఉత్తమమైన మానవ జన్మకు సార్థకత దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రాజశేఖర శర్మ, గుండేశ్వర శర్మ, హరీష్ జోషి, సుదీర్ శర్మ, అభిరాం శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, పొద్దుటూరి నర్సింహరావు, గంగిశెట్టి సుధాకర్, మల్లారెడ్డి, వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రియాశీల సభ్యత్వాలు అందజేతా..

- సభ్యత్వాలు అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :**

గజ్వేల్ పట్టణంలోని బిజెపి కార్యకర్తలకు క్రియాశీల సభ్యత్వ పత్రం గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ , క్రియాశీల సభ్యత్వం ఇంచార్జ్ నరసింహ ముదిరాజ్ , పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్ మరియు ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఐల మహేందర్,పట్టణ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్. పట్టణ యువమోర్చా అధ్యక్షుడు కరుణాకర్, మహిళా మోర్చా నాయకులు, మరియు ఇతర కార్యకర్తల సమక్షంలో అందజేయడం జరిగింది.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

- రైతుల మొఖంలో పండుగ వాతావరణం




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :**

ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూర్ నందు రైతు పండుగ రైతు సదస్సు,కార్యక్రమానికి గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి 50 మంది రైతులు ఉదయం 9 గంటలకు గజ్వేల్ ఐటిసి కార్యాలయం నుండి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలుదేరి వెళ్ళారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నవడ్లకు, రూ. 500 బోనస్ గురించి, రైతు రుణమాఫీ మరియు ఇతర రైతు సంక్షేమ పథకాల పై రైతూలను ఉద్దేశించి ప్రసంగిచారు.ఈ ప్రత్యక్ష ప్రసారం మన గజ్వేల్ రైతువేదికలో వీడియో కాన్ఫరేన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు వీక్షించడానికి అన్ని ఎర్పాట్లు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, శ్రీమతి రాధిక గజ్వేల్ రైతు వేధిక నుండి హాజరై మాట్లాడారు. మన మండల రైతులు గజ్వేల్ రైతు వేధికలో హాజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించినారు.ఈ కార్యక్రమంలో, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మరియు ఏఎంసి డైరెక్టర్లు నర్సింహ రేడ్డి, కరుణాకర్ రేడ్డి, యాదయ్య, గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్ ,ఎడిఎ దుబ్బాక మల్లయ్య, ఎఓ నాగరాజు మరియు ఎఈఓ లు,రైతులు ,హాజరవడం జరిగినది.

# ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ

- పూజలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, భక్తుల



**జయభేరి, నవంబర్ 30:**

ముదుచింతలపల్లి మండలంలోని పోచమ్మ ఆలయంలో అయ్యప్ప మాలధారణ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 41 రోజులు మాల ధరించిన 30 మంది స్వాములు సన్నిధానం వద్ద నియమ నిష్ఠలతో పూజ కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సుదర్శన్ గురుస్వామి 18 వ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. భజన సంకీర్తనలతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగింది. ఇక సన్నిధానం స్వాములను సుదర్శన్ గురుస్వామి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సీఆర్ పీఎఫ్ పాఠశాల విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం



**జయభేరి, నవంబర్ 30:**

మేడ్చల్ జిల్లా సిఆర్పిఎఫ్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సిఆర్పిఎఫ్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ వెల్లడించారు. తమ పాఠశాలలో అటు క్రీడలకు మరియు విద్యకు సమ ప్రాధాన్యం ఇస్తున్నామని ఆమె తెలిపారు. విద్యార్థులు కూడా ఇటు చదువుకు అటు క్రీడలకు ప్రాముఖ్యం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ 1 నుంచి మంచిర్యాలలో జరిగే 10వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హరి శంకర్, హెచ్ఎం ఆశాజీ కుమారి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, గోపాలకృష్ణ, మూర్తి, పి ఈ టి లు భాస్కర్ రెడ్డి, వినోద్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణితం టాలెంట్ పోటీలు

- పోటీల్లో పాల్గొన్న మండలంలోని పాఠశాలల విద్యార్థులు
- విజేతలైన విద్యార్థులను అభినందించిన యాజమాన్యం

**జయభేరి, నవంబర్ 30:**



మేడ్చల్ జిల్లా తూంకుంట లోని ఉన్నత పాఠశాలలో జిల్లా తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో శామీర్ పేట మరియు ముడుచింతలపల్లి మండలాల మండల స్థాయి గణితం టాలెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కాగా మేడ్చల్ జిల్లా తెలంగాణ తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అధ్యక్షులు రాజు, శామీర్ పేట మండల మ్యాథ్స్ ఫోరం అధ్యక్షురాలు రజినీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది. అనంతరం పోటీల్లో శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు గెలుపొందారు. శామీర్ పేట లోని ఉన్నత పాఠశాలకు చెందిన డి. శృతి, ఏ. ప్రవలిక, ఏ. సాయి హర్షిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందగా, దేవరయాంజల్ లోని ఉన్నత పాఠశాలకు చెందిన కే. మేఘన తృతీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా మూడుచింతలపల్లి మండలం కొత్తూర్ లోని ఉన్నత పాఠశాలకు చెందిన వై. సత్యశ్రీ, వై. అమ్ములు, ఓ. సోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందగా, ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న జీ. అలేఖ్య, ఎస్. తేజస్విని ప్రథమ , ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కాగా పోటీల్లో విజేతలైన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి, పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు నాగశారద, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా వర్క్ షాప్ సక్సెస్

- బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజెపి ఓబీసీ వర్క్ షాప్, సిద్దిపేట జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రగామిగా రూపొందుతుందని బిజెపి సభ్యత్వ నమోదు అన్ని పార్టీలకంటే భిన్నంగా ఉంటుందని అత్యధిక సభ్యత్వనమోదు బిజెపికే దక్కుతుందని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపొందడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని, సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటరమణ, గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, రమేష్ గౌడ్, రవి కురుమ, నాగు ముదిరాజ్, పంజాల అశోక్ గౌడ్, నాయిని సందీప్, అయిల మహేందర్, భాగ్యమ్మ, మమత, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో బంద్ విజయవంతం

- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 30 :**



రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టినటువంటి బంద్ విజయవంతం జరిగిందని వారు తెలిపారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలల నుండి రోజుకు ఒక పాఠశాలలో రోజుకొక హాస్టల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారు. ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మరణించారని శేఖర్ తెలియజేశరు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్స్ జరుగుతున్నప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని వారు కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ విద్యార్థులకు పాఠశాల విద్యార్థులకి నాణ్యమైన ఆహారం అందించాలి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు లేని పక్షంలో వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బంద్ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సింగటం రంజిత్, తిమ్మాపురం కార్తీక్, దినేష్, సందీప్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పైడిపల్లిలో ఘనంగా పౌరహక్కుల దినం

- హాజరైన ఆర్డీవో నారాయణ

**జయభేరి, పరకాల, నవంబర్ 30:**

పరకాల మండలం పైడిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పరకాల మండల తాసిల్దార్ వెంకట భాస్కర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా అర్డిఒ డా.నారాయణ, పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, కెవిపిఎస్ మండల కార్యదర్శి అంబాల రవీందర్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి నెల 30న చివరి శనివారం రోజున జరపాలని భారత రాజ్యాంగంలో ఉన్న పౌరుని యొక్క హక్కులను అవగాహన కల్పించడం అర్థం చేసుకోవడం కోసం అలాగే గ్రామంలో ఉన్న దళితులపై ఎలాంటి వివక్షత చూపకూడదని అలాగే వారు నివసిస్తున్న వాడలలో రోడ్లు డ్రైనేజీ మంచినీరు సౌకర్యాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కూడా వీరికి చట్టపరమైన హక్కులని ప్రతి ఒక్క మనిషిని మనిషి రూపకంగా చూసే విధంగా పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు వివేక్షత రూపాలకు గురవుతున్న వారి యొక్క సమస్యల పరిష్కారం కాకపోవడం అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ యొక్క పౌరహక్కుల దినాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పరకాల మండల ఎమ్మార్వో వెంకట భాస్కర్ కు కేవీపీఎస్ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ పరకాల మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం కేవీపీస్ వంతు సహకారాన్ని అందిస్తామని, ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటామని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు మండల స్పెషల్ ఆఫీసర్ విన్సెంట్ బాబు, ఏపీవో ఇందిరా పంచాయతి కార్యదర్శి దినేష్, ఆర్ఐ, గ్రామ అంగన్వాడి టీచర్, ఆశలు, కేవీపీస్ పరకాల మండల అధ్యక్షులు దోర్నాల కుమార్, నాయకులు పెండ్యాల తిరుపతి, శోభన్, సమృద్ధి వర్ధన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ చైర్మన్ ని ఆహ్వానించించిన

- కుడా ఛైర్మన్ ఇనుగాల



**జయభేరి, హన్మకొండ, నవంబర్ 30:**

శనివారం ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) సమావేశం సందర్భంగా తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నర్సింహా రెడ్డి ని వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండలోని వారి గృహానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లడె రమేష్, జాయింట్ సెక్రెటరీ విజేందర్, హనుమకొండ కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ తోట రాజ్ కుమార్ టి. జగన్ మోహన్ రెడ్డి, స్పెషల్ ప్రభుత్వ ప్లీడర్ నల్ల మహాత్మా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**

పరవాడ ఫార్మాసిటీ లోని ఠాగూర్ లేబ్రటరీ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందటం, 30 మంది క్షతగాత్రులుగా వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. గని శెట్టి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సౌకర్యాలను వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతులకు కోటి రూపాయలు చెల్లించవలసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక శాఖ మంత్రిగా కాకుండా యజమానులు శాఖ మంత్రిగా కార్మికు కుటుంబాలకి 40 లక్షల మాత్రమే ప్రకటించడం దుర్మార్గం అన్నారు. అచ్చుతాపురం ఎసెన్షియ ఫార్మా క్షతగాత్రులకు కూడా నష్టపరిహారం ప్రకటించారని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి మృతి చెందిన కార్మికు కుటుంబాలకి కోటి రూపాయలు, గాయపడ్డ కార్మికులకు 50 లక్షలు ప్రకటించే అందజేశారని కానీ అదే ఫార్మా పరిశ్రమలకు చెందిన ఠాగూర్ లాబరేటరీ లో మృతిచెందిన కార్మికు కుటుంబాలకి కేవలం 40 లక్షల ప్రకటించడం ఈ చర్యని కార్మిక వ్యతిరేక చర్యగా సిఐటియు భావిస్తుందని గని శెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదకర వాయువులు పీల్చిన కార్మికులకి మెరుగైన వైద్యం అందించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రమాదంపై తగిన విచారణ చేయాలని ఇంతమంది క్షతగాత్రులు కావటానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని, ప్రమాదం జరిగిన తర్వాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగి విషవాయువులు పీల్చి 30 మంది ప్రాణపాస్థితిలోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సేఫ్టీ పరికరాలు, రక్షణ చర్యలు తీసుకుని ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన కాకుండా యాజమాన్యాల పక్షాన నిలిచింది అని చెప్పడానికి ఈ కార్మిక శాఖ మంత్రి వైఖరి నిదర్శనం అన్నారు. కార్మికుల ప్రాణాలకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలని లేనట్లయితే పెద్దఎత్తున ఉద్యమిస్తామని గని శెట్టి హెచ్చరించారు. కార్మిక కుటుంబాలకి సిఐటియు అండగా ఉంటుందని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మిక కుటుంబాలకు గనిశెట్టి ధైర్యం చెప్పారు.





# మాలల సింహగర్జన విజయవంతం చేయాలి

- జిల్లా నలుమూలల నుంచి మాల సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు
- మేడ్చల్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మోహన్ కృష్ణ

**జయభేరి, నవంబర్ 30:**

డిసెంబర్ 1 న నగరంలోని పరేడ్ గ్రౌండ్స్ లో మాలల సింహగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాగా ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నుంచి మాలల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. మాలల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ సింహగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు మోహన్ కృష్ణ, జిల్లా నాయకులు పెద్దల బాలయ్య, సత్యనారాయణ , పి బిక్షపతి బుక్కరాములు, బి సాయి, ఎన్ సాయికుమార్, పి. ప్రభాకర్ పి.ప్రదీప్, జై భీమ్ హేమంత్ బి రాజు కృష్ణ పి సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

- అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే లా పటిష్టంగా ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా తెలిపారు. 2024 సం లో అనకాపల్లి జిల్లాలో ద్విచక్ర వాహన ప్రమాదాల కేసులు 103 నమోదు అవ్వగా, 104 మంది మృతి చెందారు. 35 మంది క్షతగాత్రులు అయ్యారని రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వలన ఎక్కువమంది దురదృష్టవశాత్తు మరణిస్తున్నారని ద్విచక్ర వాహనదారులు మొదటిసారి పట్టుబడితే జరిమానా, రెండోసారి పట్టుబడితే 3 నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపిన, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్లో ప్రయాణించిన, హెల్మెట్ ధరించి క్లిప్ పెట్టకపోయినా, ఐ.ఎస్.ఐ మార్క్ (నాణ్యమైన) హెల్మెట్ వాడకపోయినా, పిలియన్ రైడర్ (వెనక కూర్చున్న వ్యక్తి) తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల అటువంటి వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ చలాన్లు మూడు కంటే ఎక్కువ కట్టకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేసి జరిమానా కట్టిన తర్వాతే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీలలో రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కల్పిస్తున్నామని, ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ నెహ్రూ అవార్డు గ్రహీత

- జి.ఎస్ ధర్మారావు కి ఘనంగా పదవీ విరమణ సన్మానం



**జయభేరి, పరవాడ/స్టీల్ ప్లాంట్:**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో ఆర్ఎంహెచ్ భాగంలో సిహెచ్పి మెకానికల్ సెక్షన్లో పదవీ విరమణ పొందుతున్న జి.ఎస్ ధర్మారావు (అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మెకానికల్) నెహ్రూ అవార్డు గ్రహీత కి డీజీఎం ఆపరేషన్స్ ఇన్చార్జ్ డీజేఆర్, మెకానికల్ ఇంచార్జ్ లు హెచ్కే బిసోయ్, కేవీ సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఘనంగా పూలదండలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి పదవీ విరమణ సన్మానం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో 37 సం,లు అంకిత భావంతో పనిచేసి ఉన్నత అధికారులు, సహా ఉద్యోగుల మన్ననలు పొంది పరిశ్రమ, కుటుంబం ఉన్నతకి ఎంతో శ్రమించి నేటికీ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిహెచ్పి కలెక్టివ్ మెకానికల్ విభాగంలో తన దగ్గర పని చేసినటువంటి కాంట్రాక్ట్ కార్మికులు సాలువాతో సన్మానించి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రవిరంజన్, డివి రావు, యాదవ్, కమల్ సింగ్, దుర్గా ప్రసాద్, మల్లికార్జున్ రావు, అభిషేక్ మండల్, రితేష్ కుమార్, ఆనంద్ కుమార్, దుర్గారావు, డి వెంకటేశ్వరరావు (D2), ఎల్. వెంకటేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, రామారావు, మురళి, కార్తీక్ కుమార్, ఎస్ ఎల్ ఆర్, రత్నం, గోవింద్, కొండరాజు, ప్రసాద్, జనార్దన్, రామశంకర్, డి ఏ నాయుడు, భాస్కరరావు, శంకర్రావు, జగన్, టి. రవి, తోటి ఉద్యోగులు, స్నేహితులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ రూరల్ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభం

**జయభేరి, దేవరకొండ :**

అత్యంత ప్రజాదరణ కలిగిన హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ ప్రాంతీయ కార్యాలయం దేవరకొండ పట్టణంలో ప్రారంభంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ తెలంగాణ జెడ్ బి హెచ్ ఉదయ శంకర్ జా, ఏ ఆర్ బి హెచ్ తెలంగాణా వెన్నం శేఖర్, సీనియర్ ఏరియా హెడ్ తెలంగాణ మీలా రఘు నందు ముఖ్య అతిథులుగా పాల్గొని వీరితో పాటు నల్గొండ బ్రాంచ్ మేనేజర్ కుంభంపాటి నరసింహ దేవరకొండ జెఎస్ఓ గుండు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ భారతదేశంలోని 1,700 స్థానాల్లో విస్తరించిందని, కంపెనీ 2012లో ఐ ఆర్ డి ఏ ఐచే ఆమోదించబడిందని తెలిపారు. అప్పటి నుండి ఇది బీమా రంగంలో అత్యంత విశ్వసనీయమైన పేర్లలో ఒకటిగా ఉందని . సంస్థ అనేక సంవత్సరాలుగా అనేక ప్రశంసలు అందుకుందని పేర్కొన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ సమయంలో హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ప్రతి సామాన్యుడికి హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ సేవలందించడానికి ఈ కార్యాలయం ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో నబీల్, రాగంజి, దీపక్, బండారు రమేష్, ఊరుకొండ రాంబాబు, వీధితోపాటు 55 మంది ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక వనభోజనం గంగా హారతి కార్యక్రమం

**దేవరకొండ :**

సాగర తీరాన పెద్దమునిగల్ లో మహాశివుని సన్నిధిలో వనవాస, గంగా హారతి కార్యక్రము దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ మాసంలో నదీ, సముద్ర స్నానము, దీపారాధన ఎంతో పవిత్రము వనవాస కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన , సాగర్ తీరాన మహా శివుని సన్నిధిలో వాసవి మాతకు అభిషేక కార్యక్రమము గేమ్స్ గోపూజ ఆవు, దూడ పవిత్రమైన కార్తీక మాసంలో గోపూజ చేస్తే ఎన్నో జన్మల పుణ్యఫలం కలుగుతుంది. ఆ తదుపరి ఆటలు, పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు. ఉసిరి చెట్టు ఆవరణలో మహా ప్రసాదం. మహా ప్రసాదం తదుపరి ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు. గంగా హారతి తిలకించి ఆ మహా శివుని యొక్క ఆశీస్సులు దీవెనలు కరుణాకటాక్షాలు. దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆధ్వర్యంలో వనవాస కార్యక్రమంలు నిర్వహించినారు ఆర్యవైశ్య పట్టణ సంఘం సభ్యులు మాకు ఈ కార్తీక మాసంలో శివుని సన్నిధిలో వనవాస కార్యక్రమం గంగా హారతి కార్యక్రమం లు మాకు చాలా ఆనందంగా శివుడే ప్రత్యక్షమై మా కోరికలు తీరుస్తున్నాడు అనే విధంగా ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించినారని ఆనందం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలపల్లి నరసింహ ఆర్యవైశ్య సంఘం సభ్యులు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.







# రాత్రి వేళలలో చీమ్మ చీకటిగా ప్రధాన రహదారి

- ఎమర్వో ఆఫీస్ సెంటర్ నుంచి సబ్ స్టేషన్ కూడలి వరకు వెలగని వీధి దీపాలు
- పట్టిపు లేకుండా తిరుగుతున్న స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది, నాయుకులు

**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో స్థానిక ఎమర్వో ఆఫీస్ సెంటర్ నుంచి సబ్ స్టేషన్ కూడలి వరకు రాత్రి అయ్యితే చీమ్మ చీకటి ఆల్మకొంటుంది. రహదారికీ ఇరువైపుల ఉన్న వీధి లైట్స్ ఏవి కూడా పనిచేయ్యకపోవడంతో ప్రస్తుతం శీతకాలం అవ్వడంతో సాయంత్రం 5:30కె చీకటి అవ్వుతుండడంతో పాటు ఇదే రహదారిపై వాహనాలు రద్ది ఎక్కవుగా ఉండడంతో రాత్రి సమయంలో అటుగా ప్రయాణం చేసే గ్రామస్తులు, ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి వైపు వీధి లైట్స్ పనిచేయడం లేదు అని స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ఎన్ని మార్లు తెలియజేసి ఫిర్యాదులు చేసిన పట్టిప్పులేకుండా ఇదే రహదారి వెంబడి తిరుగుతున్నారని ప్రజలు వాపోతున్నారు. పరవాడ డివిజన్ కశింకోట ఆర్ఈసిఎస్ పరిధిలో ఉన్నప్పుడు వేసిన ఈ పోల్స్కి లైట్స్ వెలిగి ఏళ్ళు గడుస్తున్నాయని అయ్యిన గ్రామ విద్యుత్ శాఖ అధికారులు కానీ గ్రామ లైన్ మెన్స్ కానీ వీటి వైపు కన్నెత్తి చూసే సాహసం చెయ్యడం లేదని దీనిపై వెంటనే గ్రామ పంచాయతీ నాయుకులు, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్య పై పరిస్కారం చూపాలని గ్రామస్థులు కోరుచున్నారు.



# కేటీఆర్ బాష మార్చుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**జయభేరి, వేములవాడ:**

కేటీఆర్ తన భాషను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వారి హయాంలో పేదల భూములను లాక్కొని పెద్దలు పంచి పెట్టారు. మీ కార్యకర్తలను కాపాడుకోవడానికి ప్రభుత్వం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చేస్తే ఊరుకోం.

మీ వల్ల జరిగిన పొరపాటును సరిదిద్దుతున్నాం. దళిత గిరిజనులకు చెందాల్సిన భూములు ఉన్నత ర్గాలకు చెందితే దానిని సరిదిద్దడం తప్పా. మొన్న కలెక్టర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఐఏఎస్ ల సంఘం స్పందిస్తే వాటికి కేటీఆర్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ఆయన భాష వల్ల సిరిసిల్ల ప్రాంతం పరువు పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉంది. వాడు వీడు అంటే మేము కూడా వాడు వీడు అనాల్సి వస్తుంది. రేవంత్ రెడ్డి తాత వరకు ఎందుకు కేటీఆర్ మొన్నటి ఎన్నికల్లో పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి మీ అయ్యను కుర్చీలో నుంచి దింపి ఫామ్ హౌస్ కి పరిమితం చేయడాన్నీ మరిచి పోయావా.

ప్రజాస్వామ్య పంతాలో విమర్శిస్తే మేము స్వాగతిస్తాం స్వీకరిస్తాం భుతులు మాట్లాడితే మేము మాట్లాడతాం. అసెంబ్లీ సమావేశాలలో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ను వచ్చి సూచనలు సలహాలు ఇవ్వమంటే ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

# మొక్కలు నాటిన యునైటెడ్ వే ఎన్జీవో సంస్థ, డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు

- డిఐ గంగాధర్, ఎస్ఐ హారిక, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని సూచన



**జయభేరి, నవంబర్ 30:**

పచ్చదనాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో శామీర్ పేట పోలీసులు మరియు ఎన్జీవో సంస్థ, డెలాయిట్ కంపెనీ ఆధ్వర్యంలో జగన్ గూడ లోని నిక్ మార్ కళాశాల సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట డిఐ గంగాధర్, ఎస్ఐ హారిక, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, డెలాయిట్ కంపెనీ ఉద్యోగులు పాల్గొని సుమారు 10 వేల మొక్కలను నాటారు. రోజు రోజుకు అంతరించిపోతున్న ప్రకృతి సంపదను భావితరాలకు అందించే ప్రయత్నంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈ సందర్భంగా వారు వివరించారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహ చట్టలపై అవగాహన

- పరవాడ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీస్ స్టేషన్ అధికారులు



**జయభేరి, పరవాడ:**

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పరవాడ ప్రభుత్వ పాఠశాల ,సర్వజ్ఞ హైస్కూల్ మరియు సుమేధ విద్యానికేతన్ విద్యార్థులకు గుడ్ టచ్ & బాడ్ టచ్, పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహ చట్టలపై అవగాహన కల్పిస్తూ అలాగే సైబర్ నేరాలు మరియు మత్తు పదార్థాలు వినియోగంతో కలిగే నష్టాలు వివరిస్తూ పరవాడ పోలీస్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై పిల్లలకు అవగాహన కలిపిస్తు నిర్వహిస్తున్న కార్యక్రమాలకి పిల్లలు నుంచి పాఠశాల ఉపాధ్యాయులు నుంచి విశేష స్పందన వస్తుందని ఇటువంటి చట్టాలు పై పిల్లలు తెలుసుకోవడం చాలా ఉపయోగకారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి



**జయభేరి, పరవాడ:**

పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో అరబిందో యూనిట్ 16 దగ్గరలో సృజన ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీకి ఆనుకొని ఉన్న కొత్తగా ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఎటువంటి భద్రత ఏర్పాట్లు చేయకపోవడం వలన అటుగా గడ్డి మెయ్యడానికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై ఒక ఆవు మృతి చెందింది. ఇది పూర్తిగా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగిందని ఎటువంటి భద్రత ప్రమాణాలు పట్టిచుకుపోవడం, పెన్సింగ్ వెయ్యకపోవడం వలన ఒక ముగాజీవి చెనిపోయిందని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.



## ఇంటి ఇంటికి పింఛన్ల పండుగ


- ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేసిన కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

**జయభేరి, పరవాడ:**

ఒక్కరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండుగను మండల పరిధిలోని అన్ని గ్రామాల యందు కూటమి నాయకులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది వేకువజాము నుండే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు లబ్ధిదారులతో మాట్లాడుతూ డిసెంబర్ 1 ఆదివారం సెలవుదినం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గ్రామ సచివాలయ ఇబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్నట్లు అర్హత కలిగిన వారు నూతన పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని త్వరలో నూతన రేషన్ కార్డులకు కూడా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని కూటమి నాయకులు లబ్ధిదారులకు తెలియజేశారు.ఇచ్చిన మాట ప్రకారం మిగతా సూపర్ సిక్స్ పథకాలను త్వరలోనే అన్ని అమలు చేస్తామని వారు తెలియజేశారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యందు గ్రామ కూటమి నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది, తదితర గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 30:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండల కేంద్రంలోని కోనయామకుల రైతు వేదికలో 46 మంది లబ్ధిదారులకు రూ 15 లక్షల 68వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

## బంద్ విజయవంతం ఎస్ఎఫ్ఐ

- బొచ్చు కళ్యాణ్ జిల్లా ఉపాధ్యక్షుడు



**జయభేరి, పరకాల, నవంబర్ 39:**

శనివారం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు విద్యార్థులు కడుపునిండా అన్నం తింటేనే ఆరోగ్యంగా ఉండి చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో ముందుకు వెళ్తారు అలాంటిది నేటి ప్రభుత్వం విద్యార్థులకు భోజనం కల్తీ చేయడం చాలా బాధాకరం అన్నారు. ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యానికి గురైన విద్యార్థులను ప్రభుత్వమే ఆదుకోవాలని అలాగే మొన్న చనిపోయిన విద్యార్థినీ కుటుంబానికి 50 లక్షల అందించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాలు, బందులు రాస్తారోకాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు హేమంత్ పట్టణ ఉపాధ్యక్షుడు రోషన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, నవంబర్ 30:**

రైతుల శ్రేయస్సు, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతు కుటుంబాలు ఆనందంగా ఉన్నాయి అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రైతుకు మంచి రోజులు వచ్చాయి అని తెలిపారు. పంట బోనస్ 500/ప్రకటనతో పెరిగిన సన్నాలు సాగు పెరిగిందని, నేడు మరో 4లక్షల మందికి రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. సంక్రాంతి నుంచి ఎకరాకు రూ. 7,500/రైతు భరోసా సాయం ఇవ్వబోతున్నాము అని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జమిలి ఎలక్షన్లు వస్తాయని, మరల కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారా అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుడు దోవ పట్టించడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు.




# ప్రపంచ దేశ ప్రధానుల ఆలోచనల మీద ప్రజల బ్రతుకు ఉంది

ఒక్క మనిషి ఆలోచన యుద్ధము, ఏమిటి జ్ఞానము

**జయభేరి, హైదరాబాద్ :**

ఇజ్రాయేలు దేశము ప్రధాని అందరితో కలిసి ఉన్నప్పుడు రష్యా ఉక్రెయిన్, అమెరికా యిలా సౌదీ యిరాన్ ఇరాక్ భారత్ అన్ని దేశాలు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో కలిసి మెలిసి ఉండే దేశాలు, ఈ దేశాలలో ఎన్నో రాష్ట్రాలు ఎందరో ప్రజలు నానా తెగలు నానా భాషలు కలిగిన జనము జీవనము వీరి అందరిమీద అదిపతి ప్రధాని, అలాంటి పరిస్థితుల్లో ప్రధాని ఆలోచన మీద ప్రజల బ్రతుకు కాబట్టి నిర్ణయాలు ఎలా తీసుకోవాలి, ఆ రాజ్యము పరిస్థితి ఎలా ఉన్నా ప్రజల తోని సంప్రదింపులు ఉండాలి, ఒకే సారి ఏ దేశ ప్రధాని అయినా రాజయినా తన ఆలోచనకు వేరే దేశములో వ్యతిరేకము కనిపిస్తే కోపము రావడము ఉల్లంఘన అని కాకుండా ,దగ్గర కొందరిని ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని యుద్ధము చేయడము తప్పనిసరా, లేక వారికీ సందేశాలు శాంతి కొరకు ఏ విధముగా వివరిద్దాము అనే ఆలోచన ఉండాలా, యుద్ధములో ఎన్నో కుటుంబాలు నేల రాలుతాయి ఎంతో జాగ్రత్తగా కట్టుకున్న దేశము నశిస్తుంది ఎవరయినా చెడు చేసే వారితో మంచి వారు కూడా యుద్ధములో మరణించడము జరుగుతుంది, కదా పొలములో మంచి మొక్క పక్కన పిచ్చి మొక్క ఉంటుంది కదు జాగ్రత్తగా పిచ్చి మొక్కను మాత్రమే తీయాలి మంచి మొక్కకు హాని కలుగద్దు కానీ పిచ్చిమొక్క లేమో కానీ మంచి మొక్కలే ఎక్కువ నశించాయి, అన్నది యిప్పుడు జరుగుతున్న యుద్ధము. ఒక్క ఆలోచన మనిషి ఉగ్రత వల్ల ఎందరికో నష్టము ఆ దేశ ప్రధానికి నచ్చక యుద్ధము మొదలయింది, కాని అమాయకులు ఎందరో పోయారు యిలా దేశాలు ప్రజలు పోతే మిగిలేది ఏమిలేదు ఒక్క ఆలోచన మనిషిని మార్చేస్తుంది, ఆ ఆలోచన మార్చుకొని శాంతి సామరస్యముగా ఉంటే ప్రజలు బ్రతుకుతారు ఆర్థిక వ్యవస్థ నష్టపోదు ఇతర దేశాల వద్ద చేతులు చాపే పరిస్థితి రాదు, కాబట్టి ఇజ్రాయేలు దేశాలు ఆమాస్ దేశాలు ఓపికతో ఉంటే బాగుండు ఈ రోజు ఎందరో భూమిలోకి జారిపోయారు, ఏమి వచ్చింది నీళ్ళల్లో వేలు పెట్టి నోట్లో పెట్టుకుంటే రుచి తెలుస్తుందా కాపాడుకున్న ప్రజలు పోతే ఏమి మిగిలేది కాబట్టి అన్ని దేశాలకు ఏమిటి అంటే ఓపిక శాంతి జ్ఞానము దేశాన్ని దేశ ప్రజల అభివృద్ధికి దోహద పడాలి కానీ నశించద్దు. యువతకు మార్గము కావాలి కానీ అగ్గి కావద్దు కాబట్టి ఒక్క ఆలోచన వల్ల దేశాలే పోతాయి. కోపము తో తీసుకునే ఒక్క ఆలోచన మనిషి పతనంకు దారి తీస్తుంది, కాబట్టి ప్రధాని కాని రాజు కాని జ్ఞాన వంతుడు ఓపిక వంతుడు నేర్పరి ఆలోచన పరుడు మహా జ్ఞాని అయి ఉంటేనే, దేశము బాగుపడుతుంది ప్రజలు సురక్షితముగా ఉంటారు అలాకాక తన మనోభావాలు దెబ్బతిన్నాయని ఒక దేశములోని ప్రజల భద్రత ను తనచేతిలోనికి తీసుకొని యుద్ధము చేయడము వలన ప్రభుత్వానికి నష్టము, అన్ని రకాల నష్టము మెల్లగా కట్టుకున్న దేశము కోపానికి పట్టుదలకు,ఒక్కసారి కూలితే మళ్ళీ కట్టాలి అంటే ఏండ్లు పడుతాయి ఇంతలో పక్కన దేశాలు అభివృద్ధిలో ముందుకు పోతాయి, మళ్ళీ కట్టుకుంటూ వచ్చేసరికి పేదరికము తప్పా ఏమి మిగలదు. కాబట్టి జ్ఞానము పెరిగింది. జ్ఞానము పెంచుకున్నోడు బలముగా ఉంటాడు. జ్ఞానాన్ని రసాయన యుద్ధాలని నానా రకాలుగా జ్ఞానాన్ని చెడు త్రోవలో పెడితే మానవ జాతికే నష్టము, అతి సూక్ష్మముగా ఆలోచించి రోగమును కనుగొనే మైక్రోస్కోపు లాగా జ్ఞానము కనుగొన్నది ఎక్కువ జ్ఞానము అభివృద్ధికి తోడ్పడాలి లేక ఎవరి గొయ్యి వారు తవ్వుకోడానికి అవుతుంది అంటారు జ్ఞానులు ,యువతకు మార్గం చూపాలి యుద్ధాలు కాదు అని గమనించాలి అని ప్రజలు చెబుతున్నారు జ్ఞానులు వివరిస్తున్నారు, యుద్ధాలేమిటి అజ్ఞానము తప్పా ఎలా అభివృద్ధి, చెందాలి యువతకు మార్గము దేశములోని పేదరికపు నిర్మూలనా ఎలా జరుగాలి అని ఆలోచన ఒక గమ్యాన్ని చేరుస్తోంది,విద్య లేని వారికీ విద్యా అభివృద్ధి పిల్లలు అభివృద్ధి అలా వ్యాపార కూడలి ఉద్యోగాల పద్దతి.

**వీలయితే నూతన ప్రభుత్వ విధానాలు:**

ప్రభుత్వం దుకాణాలు మొత్తము సర్కారు షాపుల విధానము కిరాణము, సిమెంట్, మెడికల్, ఐరన్ ప్లాస్టిక్, ఇలా అన్ని దుకాణాలు సర్కారుచే సర్కారు ధరలతో ఉన్నప్పుడు మార్పు బాగుంటుంది, అలా చేస్తూ, సర్కారువి అయి ఉండాలి, ప్రజలందరికి సర్కారు రేటు ఒకటే విధానము పెడుతూ ప్రతి దేశములో ప్రజలను ఈ ప్రభుత్వ దుకాణాలలో వారి వారి దనములో కొంత నుండి ఎంతవరకయినా పెట్టుబడి లాగా పెట్టడానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తే ప్రజలు మీ ప్రజలు అవుతారు, ఆ విధానము వీలయితే యివ్వాలి ప్రజలతో ప్రభుత్వము అభివృద్ధిలోకి వెళుతుంది ప్రజల పెట్టుబడి గనుక ప్రభుత్వ ఇండస్ట్రీలలో ప్రజల పెట్టుబడి ఎవరు ఎంత వరకు పెట్టుబడి పెడుతారో వాటిని బట్టి నిర్ణయము చేసుకోవడము వీటిని బట్టి లెక్కలు మూడేళ్లకు ఒక మారు లెక్కలు చూసి ప్రజలకు చెప్పడము వలన వారు ప్రజలుగా ప్రభుత్వ బంధువులు అవుతారు భాగస్వాములవుతారు, ప్రతీ పరిశ్రమలో భాగస్వాముల చేస్తూ ప్రభుత్వాల దుకాణాలు చేస్తూ ఎన్నో ఉద్యోగాలు వస్తాయి, అందరు ఉద్యోగాలు చేస్తూ కంపనీలలో ప్రభుత్వము ప్రజల దనము పెట్టుబడిగా చేయడము వలన సర్కారు మనది అనే పేరు వస్తోంది, యిలా అభివృద్ధి దిశలో వెళ్ళాలి గాని యుద్ధాలు వల్ల నష్టమే కాని లాభము శూన్యము, కాబట్టి ఇశ్రాయేలు యితరదేశాలు ఆలోచించాలి, అంటున్న ప్రజలు మేధావులు ఇతర దేశాలు కూడా రాజకీయాలు కాకుండా యువతకు అభివృద్ధి, వృద్ధులకు చేయుత ఇలా చేస్తూ పిల్లలకు మార్గము చూపించే ప్రక్రియలు దేశములోని పద్దతి సంస్కృతీ నీతి నిజాయితీ క్రమశిక్షణ యింకా లోక జ్ఞానము ఓటమి కాదు గెలుపు దశగా యుద్ధముకాదు చదువులో మాటల్లో చేతల్లో పనిలో యుద్ధమనే జ్ఞానము చదువులో అభివృద్ధిలో గెలవాలి, కాని నష్టముతో కాదు ఇప్పుడు జరిగే యుద్ధాలు కాదు అనే పాఠాలు పిల్లలకు ఉండాలి యుద్ధాలు నష్టాలే అలాంటి యుద్ధాలు దేశము నుండి మొదలుకొని రాష్ట్రాలు జిల్లాలు పల్లెలు జరిగే దాడులు చివరికి యింటి మీద ఎవరికీ వారు బంధువులు చేసుకునే దాడుల వరకు ఎంత నష్టము వారికి పాఠాలా ద్వారా పిల్లలకు మంచి నేర్పాలి పెద్దలకు ప్రతీ ఒకరికి సైకోలాజికల్ పాఠము మరియు మన పురాతన గ్రంథాలు, వాటి ప్రాముఖ్యత ఆన్లైన్లో, వివరించాలి,ఓపిక మంచి గౌరవము నీతి నిజాయితీ, ఇవి ప్రతీ రాబోయే తరానికి వెలుగులా మార్గమయి ఉండాలి,మర్యాద ఇవి ప్రతీ విమాన యాణములో రైలులో బస్సుల్లో ఆటోలో టాక్సుల్లో ఇలాంటి వాటి గూర్చియే దేశముకు ఆదేశము సేకరించి ప్రజలకు యువతి యువకులకు తెలిసే విధముగా,వాయిస్ పెట్టాలి కలిసి ఉంటేనే విజయము, పోట్లాట వల్ల నష్టము కాబట్టి ఓపిక నే ఒక దేశము అదే ప్రపంచ దేశాలు కావాలి, ప్రజలలో పిల్లలు యువతీ యువకులకు ఆ దేశ గ్రంధాలు వివరించాలి బాధ్యతలు ఎప్పుడు మొదలవు తాయి చెప్పాలి, యిలా ప్రభుత్వ బాధ్యతలు తీసుకోవాలి కాని యుద్ధముకాదు, అది నష్టమే అంటున్నారు జ్ఞానులు.

నూతన జ్ఞానము ప్రజలకు కనబడాలి ఎక్కడ జనములో నవ్వు ఉండాలి. కాని కఠినత్వము రాయిల అవుతుంది అది ఒక్కసారే పగిలే పరిస్థితి వస్తుంది దేశానికి ప్రధాని లేదా రాజు అయినా ప్రజలకు అన్ని తెలిసిన తండ్రి అని అర్థము. కాబట్టి సున్నితముగా సురక్షితముగా చేయడమే దేశము రక్షణలో ఉంటుంది. ప్రధానులారా పదిలము మీ దేశములోని ప్రజలు, మీ ఆలోచననే మీ ప్రజలు ఎప్పుడు రాజు కాని ప్రధాని కాని, మేల్కొని ఉండుడే మీ బాధ్యత అన్నట్టుగా దేశం రక్షణ అని అర్థముగా ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు దేశానికి దేశాలకు ఉషస్సు కోపాలు వదిలేయండి ప్రేమలు పంచుకోండి, అప్పుడే అభివృద్ధి ఎక్కడయినా లేదా అంతా నష్టమే ఎంత మట్టుకు అగ్నిలో వేలు పెడితే అంతా కాలుతుంది. దూరముగా ఉంటే క్షేమమే మరి కోపము నష్టమే ప్రేమ అభివృద్ధి ఏది కావాలో మీ ఓపిక మీద ఆధారము ప్రజల జీవనము అని ఆలోచించండి అందరు ప్రధాని లేక, రాజు, వీరికి ఈ ప్రజలంతా వారి పిల్లలే అన్నది, రాజ్యము దేశము చెబుతుంది ఎందుకు దేశములో ఎన్నోకోబద్దారు బాధ్యతగా కాబట్టి నిర్ణయాలు మీ చేతిలో బస్సు లోని జనము నడిపే వారిచేతిలో మరి యిజ్రాయేలు ఎన్ని సార్లు ఈ బస్సును కొట్టేసారు ఆమాసు యిరాన్ ఇవన్నీ ప్రజల భవిష్యత్తు వారి చేతిలో అన్నది మరిచారా ప్రజలను రక్షించడానికా కాదు ఇది విధ్వంసమే కదా, ఈలాగా కరెక్టే కాదు జ్ఞానము పెరిగింది పద్ధతులు మారాయి వెనుకటి రోజులు కాదు అంతా జ్ఞానము పరుచుకొని పతంగి అయింది మరి అలాంటిది యుద్ధాలు కాదు అభివృద్ధి ముఖ్యము అంటున్న జనము మేధావులు కూడా, నూతన పద్ధతుల కొరకు యువతను అడగండి. ఎలాంటి విధానాల ద్వారా వెళితే భాగుంటుంది అవకాశము ఇవ్వండి మంచి ఆలోచన పరులు ఇంజనీర్లు ఎందరో జ్ఞానవంతులు పిల్లలు ఉన్నారు అవకాశము ఇవ్వండి ఎవరు ఏవిదానము చెబుతారో వినండి నచ్చకుంటే వదిలేసి వెళ్లడమే అలాగా ప్రపంచ దేశ ప్రధానులారా యుద్ధాలు కాదు. బ్రతుకుమీద, చదువుమీద, అభివృద్ధిమీద ఆలోచన అనే యుద్ధము చేయండి. నష్టాలు వద్దు అంటున్న మేధావులు.

**శోభన్ బాబు**
**సీనియర్ రిపోర్టర్,**
**సెల్ : 81062 61026**

# స్పా సెంటర్లులో చీకటి దందా..

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 30:**

హైదరాబాద్‌లోని స్పా సెంటర్లలో చీకటి దందాకి ఏమాత్రం ఫుల్‌స్టాప్ పడడంలేదు. స్పా ముసుగులో జరుగుతున్న దందాపై వేట కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా.. స్పా సెంటర్లపై దాడి చేసి, ముఠా గుట్టురట్టు చేయడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్ మహానగరంలోని స్పా సెంటర్ల ముసుగులో దందాలకు కొందరు ఖాకీలే పాల్పడుతున్నట్లు తేలింది. విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో చర్యలు మొదలుపెట్టారు.స్పా సెంటర్ల ముందు తమ అనుచరులను ఉంచి వెనక దందాలు నడిపిస్తున్నారట కొందరు పోలీసులు. స్పా సెంటర్ల నుండి డబ్బులను దండుకుంటున్నారట. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేసరికి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఓ స్పా సెంటర్‌పై దాడులు చేసిన పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు స్పా సెంటర్ వెనుక ఓ హోంగార్డు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఈ అంశాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు పోలీసులు. ఇదిలా ఉంటే, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పా ముసుగులో గలీజ్ దందాలను నడిపిస్తున్న సెంటర్‌పై దాడులు చేశారు. పోలీసులు విచారణ చేయగా దాని వెనక ఇద్దరు కానిస్టేబుల్ ఉన్నట్లు గుర్తించారట. సదరు ఇద్దరు కానిస్టేబుల్స్ స్పా ముసుగులో దండాలు నడిపిస్తూ ఆర్థిక లావాదేవీలను జరుపుతున్నట్లు తేలింది. ఈ అంశం డీసీపీ దృష్టికి వెళ్లడంతో ఇద్దరి కానిస్టేబుల్‌పై చర్యలను తీసుకున్నారు.మరోవైపు స్పా సెంటర్లో నడుపుతున్న మహిళలతో కాంటాక్ట్స్ పెట్టుకొని గుట్టు చప్పుడు కాకుండా పెద్ద మొత్తంలో డబ్బులను తీసుకుంటున్నారు కొంతమంది పోలీసులు. అంతేకాకుండా ఆ మహిళలతో డాన్సులు వేస్తూ, చింతలేస్తూ ఎంజాయ్ చేస్తున్న వీడియోలు బయటపడ్డాయి. బాలానగర్‌లో ఉన్న పెద్ద కాలనీలో మసాజ్ సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా దందాలను నడిపిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులను తీసుకుంటున్నరన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక, మరికొన్ని చోట్ల వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి అందులో వీడియో కాల్స్ ఫోటోలను పెట్టి విటులను ఆకర్షించేలా ఒప్పందాలను కూడా చేసుకుంటున్నారని సమాచారం. స్పా సెంటర్ల ముసుగులో కొందరు ఖాకీలు గుట్టు చప్పుడు కాకుండా ఆర్థిక లావాదేవీలతో పాటు జల్సాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాలు ఉన్నతాధికారుల దృష్టికి చేరుకోవడంతో చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతుంది.



jayabheridaily.com






## భానుమతి రామకృష్ణ సాక్షిగా.. ఎన్టీఆర్ హీరోయిన్ ఫస్ట్ లుక్

దివంగత నందమూరి హరికృష్ణ మనవడు, నందమూరి జానకిరామ్ తనయుడు నందమూరి తారక రామారావుని హీరోగా పరిచయం చేస్తూ దర్శక, నిర్మాత వైవీఎస్ చౌదరి ఓ చిత్రాన్ని నిర్మించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో తెలుగమ్మాయి వీణారావు కథానాయికగా పరిచయం అవుతున్నది. శనివారం వీణారావు ఫస్ట్ లుక్‌ని ప్రొడ్యూసర్స్ సుప్రియ యార్లగడ్డ, స్వప్న దత్‌లు లాంచ్ చేశారు. తెలుగమ్మాయి వీణారావు ప్రతిభావంతురాలైన కూచిపూడి డ్యాన్సర్ అని, తెరపై అద్భుతమైన నటిగా కూడా రాణించే టాలెంట్ తనకుందని, యంగ్ చాప్ ఎన్టీఆర్ ఫస్ట్‌లుక్‌కి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చిందని, అలాగే వీణారావు కూడా అందరికీ నచ్చుతుందని దర్శకుడు వైవీయస్ చౌదరి ఆశాభావం వెలిబుచ్చారు.



## ఆ ప్రచారం వల్ల వాళ్లకు ఒరిగేదేంటో?

ప్రెగ్నెన్సీ కారణంగా షూటింగ్‌లకు దూరమైన దీపిక.. మళ్లీ కెమెరా ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇటీవలే ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు దీపిక పదుకోన్. 'జీవితం అంటే అనుభవాల సమాహారం. అందులో కొన్ని చేదుగా ఉంటే, కొన్ని తీపిగా ఉంటాయి. ప్రస్తుతం అమ్మగా తీయనైన అనుభూతిని ఎంజాయ్ చేస్తున్నాను. ఇక నటిగా నా బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఓవైపు కథలు కూడా వింటున్నా. 'కల్కి 2898ఏడీ' తర్వాత సౌత్ నుంచి కొన్ని ఆఫర్లు వచ్చాయి. కానీ.. నా స్థాయికి తగ్గట్టుగా అవి లేవు. అందుకే అంగీకరించలేదు. సరైన కథలు వస్తే తప్పకుండా మళ్లీ సౌత్ సినిమాలో నటిస్తా' అని తెలిపారు దీపిక పదుకోన్. ఇంకా మాట్లాడుతూ 'నేను పారితోషికం ఎక్కువగా డిమాండ్ చేస్తున్నానని ఓ వార్త ఈ మధ్య బాగా ట్రోల్ అవుతున్నది. అందులో ఏ మాత్రం నిజం లేదు. 'కల్కి 2898ఏడీ'కి ఏకంగా పదికోట్లు తీసుకున్నానని కూడా రాసేశారు. అవాస్తవాలు ప్రచారం చేయడం వల్ల వాళ్లకు ఒరిగేదేంటో నాకైతే అర్థం కాలేదు. కథ, పాత్ర నచ్చితే.. రెమ్యునరేషన్ గురించి నేను పట్టించుకోనని నా నిర్మాతలందరికీ తెలుసు' అంటూ చెప్పుకొచ్చింది దీపిక పదుకోన్.

# టికెట్ రేట్ల పెంపు.. ఒకరోజు ముందే పుష్ప2 సందడి



హైదరాబాద్, నవంబర్ 30(నమస్తే తెలంగాణ): ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 5న విడుదల అవుతున్న 'పుష్ప2' చిత్రం మన రాష్ట్రంలో మాత్రం ఒకరోజు ముందే సందడి చేయనున్నది. 4న పలు థియేటర్లలో బెనిఫిట్ షోలు ప్రదర్శించనున్నారు. మరోవైపు 'పుష్ప2' బెనిఫిట్ షో టికెట్ ధరపై అదనంగా రూ.800 పెంచుకునేందుకు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 4న రాత్రి 9:30, అర్ధరాత్రి ఒంటిగంట షోకు రూ.800 పెంపు వర్తించనున్నది. దీంతో జీఎస్టీ అన్నీ కలుపుకొని సింగిల్ స్రీన్స్ టికెట్ ధర రూ.1121కాగా, మల్టీప్లెక్స్ టికెట్ ధర రూ.1239గా నిర్ణయించారు. మొదటి నాలుగు రోజులపాటు సింగిల్ స్రీన్స్ టికెట్ ధరపై రూ.150, మల్టీప్లెక్స్ టికెట్ ధరపై రూ.200 పెంచుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఇక, డిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్లపై రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150, డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ స్క్రీన్ టికెట్‌పై రూ.20, మల్టీప్లెక్స్ టికెట్‌పై అదనంగా రూ.50 ధర పెంచేందుకు హోంశాఖ ఆదేశాలిచ్చింది. ఆ తర్వాత సాధారణ రేట్లు ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలా ఉండగా 'పుష్ప2' చిత్రం ఆరు భాషల్లో 12 వేలకి పైగా స్క్రీన్‌లలో విడుదలకానున్నది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com